## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

## అసఫ్ జాహీ వంశం- రాజకీయ చరిత్ర

### నిజాం-ఉల్-ముల్క్ (1724-48)



- ఇతను అసఫ్ జాహీ వంశ స్థాపకుడు.
- ఇతని అసలు పేరు - మీర్ ఖమ్రుద్దీన్ ఖాన్.
- ఇతన్ని ఔరంగజేబు 4000 సేనకు మున్సబ్ దారునిగా నియమించి “చిన్ కిలిచ్ ఖాన్" అనే బిరుదునిచ్చాడు.
- ఫరూక్ సియార్ 7000 ల సేనకు ఇతన్ని మున్సబ్ దారునిగా నియమించి ఫతేజంగ్,నిజాం-ఉల్-ముల్క్ అనే బిరుదులనిచ్చాడు.
- మొగల్ చక్రవర్తి మహమ్మద్ షా 8000 సేనకు ఇతన్ని మున్సబ్ దారునిగా నియమించి అసహో అనే బిరుదునిచ్చాడు.
- ఇతను 1724లో శక్కర్ ఖేదా యుద్ధంలో ముబారిజ్ ఖాన్ ను ఓడించి అసఫ్ జాహీ రాజ్యంను స్థాపించాడు.
- ఇతను ఔరంగాబాదు రాజధానిగా చేసుకొని పరిపాలన చేశాడు.
- 1739 "కర్నాల్" యుద్ధంలో పర్షియా రాజు “ నాదిర్షా ” మొఘల్ సైన్యాన్ని ఓడించగా నాదిర్ షాకు,మొఘులకు మధ్య శాంతి ఒప్పందం కుదర్చడంలో నిజాం-ఉల్- ముల్క్ కీలక పాత్ర పోషించాడు.
- ఈ ఒప్పందం ప్రకారం కోహినూర్ వజ్రం, నెమలి సింహాసనంలను నాదిర్షాకు మొఘల్ రాజులు ఇవ్వడం జరిగింది.
- 1748లో ఢిల్లీ పై అహ్మద్ షా అబ్దాలీ దండెత్తగా మహ్మద్ షా రంగీలాకు సహాయం చేయడానికి వెళుతూ బుర్హనపూర్ వద్ద అనారోగ్యం పాలై మరణించాడు.

### నాజర్ జంగ్ (1748-50)

- నిజాం-ఉల్-ముల్ రెండవ కుమారుడు
- మొఘల్ చక్రవర్తితో నిజాం ఉదెలా అనే బిరుదును పొంది దక్కన్ సుబేదార్ అయ్యాడు.

Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- నిజాం-ఉల్-ముల్ మరణానంతరం నాజర్ జంగ్ తన మేనల్లుడైన ముజఫర్ జంగ్ తో వారసత్వ యుద్ధం మొదలైంది.
- ముజఫర్ జంగ్, ఫ్రెంచి గవర్నర్ డూప్లెలు కుట్ర చేసి నాజర్జంగ్ ను చంపించారు.


## ముజఫర్ జంగ్ (1750-51)

- ఫ్రెంచి గవర్నర్ డూప్లె సహాయంతో ముజఫంగ్ నవాబుగా నియమించబడ్డాడు.
- 1751 లో పాండిచేరి నుండి ఔరంగబాద్ వెళ్తున్నపుడు కడపలోని రాయచోటి దగ్గర "లక్కిరెడ్డిపల్లి" వద్ద కడప నవాబు (హిమ్మత్ ఖాన్) ముజఫర్ జంగ్ ను చంపివేశాడు.

## సలాబత్ జంగ్ (1751-61)

- ఫ్రెంచి అధికారియైన బుస్సి నాజంగ్ తమ్ముడైన సలాబత్ జంగ్ ను హైదరాబాద్ నవాబుగా ప్రకటించాడు.
- దాంతో ఇతడు 1752 లో ఉత్తర సర్కారులను ఫ్రెంచ్ వారికి బహుమానంగా ఇచ్చాడు. (1759లో వెనక్కి తీసుకున్నాడు)
- ఇతని కాలంలోనే బొబ్బిలి యుద్ధం (1757), చందుర్తి యుద్ధం (1758) లు జరిగాయి.
- 1761లో సలాబత్ జంగ్ ను బీదర్ కోటలో బంధించి తానే పాలకుడినని నిజాం అలీ ప్రకటించుకున్నాడు.

## నిజాం అలీఖాన్ (1761-1803)



## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- ఇతనిని రెండవ అసఫ్ జా అంటారు. ఇతని కాలం నుండి అసఫ్‌హీలు నిజాములుగా పిలవబడ్డారు.
- నిజాం అలీ రాజధానిని ఔరంగాబాద్ నుండి హైద్రాబాద్ కు మార్చాడు.
- జోగి పంతులు మధ్యవర్తిత్వంతో ఉత్తర సర్కారులు (శ్రీకాకుళం, రాజమండ్రి, ఏలూరు, ముస్తఫానగర్) 1766లో బ్రిటీషువారి పరమైనాయి
- లార్డ్ వెల్లస్లీ ప్రవేశపెట్టిన సైన్యసహకార ఒప్పందంలో చేరిన మొదటి రాజు - నిజాం అలీఖాన్.
- మూడవ మైసూరు యుద్ధంలో పొందిన కడప, బళ్ళారి ప్రాంతాలతో పాటు అనంతపూర్ ప్రాంతాలను కూడా సైన్య సహకార పద్ధతిలో భాగంగా బ్రిటీష్ సైన్యానికి అయ్యే ఖర్చు కింద ఇవ్వడం జరిగింది.
- అందువల్ల ఈ ప్రాంతాలను “దత్త మండలాలు” అంటారు.
- ఫ్రెంచి అధికారి “రేమాండ్” సహాయంతో నిజాంఅలీ గన్ ఫౌండ్రిని ఏర్పాటు చేశాడు.
- క్రీ.శ. 1798లో నిజాం అలీ కాలంలోనే "జేమ్స్ పాట్రిక్” బ్రిటీష్ రెసిడెంట్ గా నియమింపబడ్డాడు.
- నిజాం అలీ 1803లో “రెసిడెన్సీ భవనము” నిర్మించాడు. దీని ప్రధాన ఆర్కిటెక్ - శామ్యూల్.
- ఇతని ఇతర నిర్మాణాలు : * మోతిమహల్ • గుల్షన్ మహల్ • రోషన్ మహల్

### సికిందర్ జా (1803-1829) (మూడవ అసఫ్ జా)



- ఇతని పేరుమీదుగానే సికింద్రాబాద్ ఏర్పడింది.
- ఇతని కాలంలో బ్రిటీష్ రెసిడెంట్ చేతిలో కీలుబొమ్మగా మారిన చందులాల్ 1806లో పేష్కారుగా నియమించబడ్డాడు
- 1811లో హైద్రాబాద్ లో బ్రిటీష్ రెసిడెంట్ గా హెన్రీరస్సెల్ వచ్చాడు.

## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- సంస్థానంలో శాంతిభద్రతలను కాపాడటానికి రస్సెల్స్ దళం లేదా హైద్రాబాద్ కాంటిజెంట్ సైన్యాన్ని ఏర్పరిచాడు. ఈ దళం హైదరాబాద్ సైన్యంగా పేరుపొందింది.
- రస్సెల్స్ దళం నిర్వహణ ఖర్చు పెరగడంతో నిజాం, పామర్ కంపెనీ నుండి 60 లక్షల అప్పు తీసుకున్నాడు.
- హెన్రీ రస్సెల్ తరువాత బ్రిటీష్ రెసిడెంట్ గా వచ్చిన చార్లెస్ మెట్ కాఫ్ పలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టాడు.

## నాసీరుద్దౌలా (1829-1857) (నాలుగవ ఆసఫ్ జా)



ఇతని కాలంలో ప్రధాన సంఘటనలు: 1) వహాబి ఉద్యమం 2) బేరారు దతత

### వహాబి ఉద్యమం:

- హైద్రాబాద్ లో దీనికి నాయకత్వం వహించినది నాసిరుద్దేలా తమ్ముడు "ముబారిజ్ ఉద్దేలా".
- ఆంగ్లేయులు ఇతనిని అరెస్టు చేసి గోల్కొండ కోటలో బంధించగా 1854లో అక్కడే మరణించాడు.
- ఈ ఉద్యమానికి కడప-కర్నూల్ నవాబుల నాయకుడు గులాం రసూల్ ఖాన్ మద్దతు పలికాడు. ఇతడు తిరుచునాపల్లి జైలుకు పంపబడ్డాడు.

### బేరార్ ఒప్పందం:

- నిజాం తమనుండి తీసుకున్న 60లక్షలను 1850డిశంబర్ 31లోగా చెల్లించాలని బ్రిటీష్ ప్రభుత్వం షరతు విధించింది.


## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- 1853లో గవర్నర్ జనరల్ డల్హౌసి మరియు నసీరుద్దేలా మధ్య బేరార్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం తరువాత రస్సెల్ సైన్యాన్ని హైద్రాబాద్ కంటిజెన్సి సైన్యంగా మార్చి బ్రిటీషు-ఇండియా సైన్యానికి అనుబంధ దళంగా మార్చారు.
- అంతేకాకుండా ఈ ఒప్పందం ప్రకారం బ్రిటీషువారికి బీరార్, రాయచూర్, ఉస్మానాబాద్ ప్రాంతాలను ఇచ్చారు.
- ఈ అవమానాన్ని తట్టుకోలేక ప్రధాని అయిన సిరాజ్ వుల్ ముల్క్ అనారోగ్యంపాలై మరణించాడు.
- ఆ సమయంలో 24ఏళ్ళ "మీర్ తురబ్ అలీఖాన్" (సాలర్‌జంగ్-1) హైద్రాబాద్ ప్రధాని అయ్యాడు.
- 1857 మే 10న మీరట్ లో సైనిక తిరుగుబాటు ప్రారంభం అయినపుడు హైద్రాబాద్ నవాబ్ - నాసిరుద్దౌలా
- తిరుగుబాటు ప్రారంభం అయిన వారం రోజులకు నసిరుద్దేలా మరణించాడు.
- అప్పుడు అఫ్జల్  ఉద్దేలా హైద్రాబాద్ నవాబు అయ్యాడు.

### అఫ్జల్  ఉద్దౌల (1857-1869)

- అఫ్జల్  ఉద్దౌల మరియు ఇతని ప్రధాని సాలార్జంగ్ 1857 తిరుగుబాటు కాలంలో బ్రిటీషు వారికి మద్దతు పలుకుటకు నిర్ణయించారు.
- తిరుగుబాటు అణచివేయబడిన తరువాత 1861లో బ్రిటీషువారు అఫ్జల్  ఉద్దౌలకు 'స్టార్ ఆఫ్ ఇండియా'. (విశ్వసనీయ మిత్రుడు) అనే బిరుదునిచ్చారు.
- చౌమహల్లా ప్యాలెస్ నిర్మాణం నసీరుద్దేలా ప్రారంభించగా అఫ్జల్ ఉద్దేలా పూర్తిచేసాడు.

### మీర్ మహబూబ్ అలీఖాన్ (1869-1911)



## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- అఫ్జల్ ఉద్దౌల మరణానంతరం అతని2 సంవత్సరాల కుమారుడు "మీర్ మహబూబ్ అలీఖాన్" హైద్రాబాద్ నవాబుగా ప్రకటించబడ్డాడు. ఇతనికి (సాలార్‌జంగ్ నేతృత్వం వహించి కమిటీ సంరక్షకురాలిగా ఉన్నది)
- మహబూబ్ అలీఖాన్ కు 18 సంవత్సరాలు పూర్తయినందున 1884లో లార్డ్ రిప్పన్ స్వయంగా హైదరాబాద్ వచ్చి మహబూబ్ అలీఖాన్ కు అధికారాలు అప్పగించాడు.
- హైద్రాబాద్ సంస్థానంను సందర్శించిన మొట్టమొదటి వైస్రాయ్ - లార్డ్ రిప్పన్.
- **ఇతని ప్రముఖ పాలనా సంస్కరణలు:** -మీర్ మహబూబ్ అలీఖాన్ 1893లో ఖ్వానుంచా-ఇ-ముబారక్ అనే రాజపత్రం ద్వారా రాజ్యాంగ పరమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు.
- ఇతని కాలంలోనే చందారైల్వే సంఘటన జరిగింది.
- ఈయన కాలంలోనే చాదర్‌ఘాట్ లో థియోసోఫికల్ సొసైటీ (దివ్యజ్ఞాన సంఘం) స్థాపించబడినది.
- **విద్యారంగంలో మీర్ మహబూబ్ అలీఖాన్ చొరవ:** ముస్లిం బాలికల ప్రత్యేక పాఠశాల - 1885 (సయ్యద్ బిల్ గ్రామి చొరవతో)
- నాంపల్లి బాలికల పాఠశాల - మెడికల్ కళాశాల - హైద్రాబాద్
- సరూర్‌నగర్ అనాథాశ్రయంలో బాలికల పాఠశాల - 1905.
- ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు - వరంగల్, ఔరంగాబాద్
- ఇతని కాలంలో రెండవ సాలర్‌జంగ్ రాజభాషగా పర్షియన్ భాష స్థానంలో **ఉర్దూ భాషను** ప్రవేశపెట్టాడు.
- ఇతని కాలంలోనే అసఫియా లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో పర్షియన్, అరబిక్ సంస్కృత భాషల పుస్తకాలు అందుబాటులో ఉండేవి.
- ఇతని కాలంలో వరుసగా సాలార్‌జంగ్-1, సాలార్‌జంగ్-2, అస్మాన్ జా, వికార్-ఉల్-ఉమా (వికారుద్దీన్), కిషన్ ప్రసాద్లు ప్రధానులుగా పనిచేసారు.
- ఇతని ప్రధాని వికారుద్దీన్ - ఫలక్ నుమా ప్యాలెస్ నిర్మించాడు.
- **మూసీనది వరద (1908):** 1908 సెప్టెంబర్ 29న పెను తుఫాన్ వచ్చి మూసీనదికి వరదలు వచ్చాయి.
- మళ్ళీ భవిష్యత్ లో మూసీనదికి వరదలు రాకుండా 1909 లో ప్రముఖ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యతో ఆనకట్టల నిర్మాణానికి ప్లాన్ గీయించాడు.

**ఇతని ముఖ్య నిర్మాణాలు :**

**టౌన్ హాల్ :** 1905 ఆగస్టు 25 న తన 40వ జన్మదిన సందర్భంగా నిజాం మహబూబ్ అలీఖాన్ పబ్లిక్ గార్డెన్ లో టౌన్ హాల్ నిర్మాణాన్ని ప్రారంభించాడు. దీనిని 7వ నిజాం పూర్తి చేశాడు.

Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

**విక్టోరియా మెమోరియల్ అనాథ శరణాలయం :** విక్టోరియా మహారాణి మీర్ మహబూబ్ అలీఖానకు గ్రాండ్ కమాండర్ స్టార్ ఆఫ్ ఇండియా అనే బిరుదును ఇచ్చింది. అందుకని 1905 ఫిబ్రవరి 14న విక్టోరియా మెమోరియల్ అనాథ శరణాలయాన్ని సరూర్ నగర్ లో నిర్మించాడు.

**విక్టోరియా జనానా హాస్పిటల్:** వేల్స్ రాకుమారుడు హైదరాబాద్ రాజ్యాన్ని సందర్శించిన సమయంలో మీర్ మహబూబ్ అలీఖాన్ విక్టోరియా జనానా హాస్పిటల్ ను కట్టించాడు.

## మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ (1911-1948)



1. పూర్తి పేరు - నవాబ్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ బహద్దుర్.

2. జననం - 1886 ఏప్రిల్ 6, మరణం - 1967 ఫిబ్రవరి 24

3. ఇతను 7వ అసఫ్ బిరుదుతో నిజాం పదవిని అలంకరించాడు.

### పాలన సంస్కరణలు:

- హైదరాబాద్ సంస్థానంలో శాసనవ్యవస్థ నుంచి న్యాయ వ్యవస్థను వేరుచేసిన ఘనత మీర్ ఉస్మాన్ అలీఖానకు దక్కుతుంది
- భారతదేశం మొత్తంలో శాసన వ్యవస్థ నుంచి న్యాయవ్యవస్థను వేరుచేసిన మొదటి సంస్థానం - హైదరాబాద్

## Static GK- స్టాటిక్ అంశాలు (గ్రూప్స్, SI, Constable, ఇతర పరీక్షల కొరకు)

- హైదరాబాద్ సంస్థానంలో పరిపాలనా స్వరూపం : సంస్థానం (రాజ్యం) - నిజాం, సుభా - సుభేదారి , జిల్లా - కలెక్టర్ , తాలూకా - తహశీల్దార్ , గ్రామం- పటేల్, పట్వా రి, గ్రామ సేవకులు.

### ఏడవ నిజాం పరమత సహనం:

- ఇతని కాలంలో భద్రాచల దేవాలయానికి, తిరుపతి దేవాలయానికి వార్షిక నిధులు కేటాయించాడు.
- సీతారాంబాగ్ దేవాలయం (హైదరాబాద్) పరిరక్షణకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాడు.
- అజంతా ఎల్లోరా, రామప్ప దేవాలయం, వేయిస్తంభాల గుడి పరిరక్షణకు చర్యలు తీసుకున్నాడు.
- నిజాం ప్రభుత్వ నిధులు పొందిన హైదరాబాద్ నగర దేవాలయాలు - * మాదన్నపేట,శంకరాభాగ్,గోల్ నాక, గౌలిపుర
- నిజాం ప్రభుత్వ నిధులు పొందిన ఇతర దేవాలయాలు: * రేణుకా దేవాలయం (ఆదిలాబాద్), ఏక్ నాథ్ దేవాలయం (నాందేడ్), దేవల్ మాయా దేవాలయం (నాందేడ్)

